క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికి కృషి

కామేపల్లి: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడీ ఆనంద్‌కుమార్ తెలిపారు. మండలంలోని పొన్నేకల్ ఎస్సీ కాలనీ ఇళ్ల పై నుంచి 11 కేవీ విద్యుత్ లైన్ వెళ్లడంతో కాలనీ వాసులు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించడంతో శనివారం విద్యుత్ శాఖ అధికారులు పాత విద్యుత్ స్తంభాలు తొలగించి పెద్ద విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసులు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నాగండ్ల వెంకటేశ్వరరావు, మల్లెల వసంతరావు, వల్లభనేని అశోక్, అనుమంచినేని రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలు వేయించండి

కామేపల్లి: రైతులు పశువులకు తప్పనిసరిగా గాలికుంటు టీకాలు వేయించాలని కామేపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ నాగులు అన్నారు. శనివారం రామకృష్ణాపురంలో పశువులకు గాలికుంటు టీకాలను వేసి మాట్లాడారు. పాడి రైతులు, పశు పోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. సిబ్బంది శిరీష, కార్తీక్, ధర్మ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సన్మానం..

నేలకొండపల్లి: మండలంలోని రాయగూడెం జెడ్పీ హైస్కూల్‌లో ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు మల్లు పురుషోత్తమ్‌రావు పదవీ విరమణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించి పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, హెచ్‌ఎం బి.వెంకటేశ్వర్లు, సుంతరమోని నాగార్జున, సత్యనారాయణ, కె.నాగేశ్వరరావు, నాగయ్య, వేణు, నరేష్, రేణుకరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ఖమ్మంవ్యవసాయం/ఖమ్మంఅర్బన్: నగరంలోని 11 కేవీ మైసమ్మ గుడి ఫీడర్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-2 ఏడీఈ ఎం యాదగిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో వీఆర్‌కే సిల్క్స్ వెనుక, వరదయ్యనగర్, మమత ఆస్పత్రి రోడ్, ట్యాంక్ బండ్ వరకు కరెంట్ ఉండదన్నారు.

రేపు అప్రెంటిస్‌షిప్ మేళా

ఖమ్మం సహకారనగర్: నగరంలోని టేకులపల్లిలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 21న ఉదయం 10 గంటలకు జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్న ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో హైదరాబాద్, వివిధ ప్రాంతాలకు చెందిన ఎంఎన్‌సీ కంపెనీలు పాల్గొంటున్నాయని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు www. apprenticeship india. gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని రిజిస్ట్రేషన్ కాపీ, పదో తరగతి మెమో, కుల ధ్రువీకరణపత్రం, రెండు పాస్ ఫొటోలతో ఐటీఐ కళాశాలలో హాజరుకావాలన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

ఖమ్మం సహకారనగర్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రేషన్ డీలర్ల సంఘం బాధ్యులు జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డికి శనివారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ వెంకన్న, షేక్.జానివియాలు మాట్లాడుతూ.. రేషన్ దుకాణాలకు 100శాతం కోటా ఇవ్వాలని కోరగా.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొండా దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

జై బాపు, జైభీమ్, జై సంవిధాన్..

ఖమ్మంవన్‌టౌన్: నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జై బాపు జైభీమ్ జై సంవిధాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జావీద్‌లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ఇంటింటికి చేరవేసి ఐక్యంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు, షేక్‌బేగం నాగులమీరా, పల్లెబోయిన భారతి చంద్రం, మురళి, నీరజ, కరుణసదుబాబు, ప్రవీణ్, రవికుమార్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లు బూడిదలో పడడంతో గాయాలు

నేలకొండపల్లి: ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి రైస్ మిల్లు బూడిదలో పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. నేలకొండపల్లిలోని ఓ మిల్లులో పేరుకుపోయిన బూడిదను పక్కకు నెట్టేందుకు శనివారం జేసీబీ రప్పించారు. ఈ పని చేస్తుండగా జేసీబీ డ్రైవర్ ఉపేందర్ ప్రమాదవశాత్తు బూడిదలో పడ్డాడు. దీంతో వేడి, మంటతో ఆయన కేకలు వేస్తుండగా ఇతర కార్మికులు బయటకు తీసేలోగా చర్మం ఊడిపోతుండడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. కాగా, మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపించారు.

అధునాతన చదువులు..


గాంధీపార్క్‌లోని గ్రంథాలయం

సకల సౌకర్యాలు..



పాత మున్సిపల్ కార్యాలయంలోని సిటీ గ్రంథాలయంలో..

నగరంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయంలో, గాంధీపార్క్‌లో ఉన్న సిటీ గ్రంథాలయాలను కేఎంసీ అధికారులు అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దారు. చదువుకునేందుకు వీలుగా ప్రత్యేక స్టడీ చైర్లు, రీడింగ్ టేబుళ్లు, ఇంటర్నెట్, తాగునీరు, టాయిలెట్లు సౌకర్యం కల్పించారు. ఇక పాత మున్సిపల్ కార్యాలయంలో అభ్యర్థుల కోసం స్టడీ హాల్‌లో ఏసీలను ఏర్పాటు చేశారు. ఇక అభ్యర్థుల కోసం రూ.5ల భోజన సదుపాయాన్ని పాత మున్సిపాలిటీలో ఏర్పాటు చేశారు. కాగా, పాత మున్సిపాలిటీ కార్యాలయం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండగా, గాంధీపార్క్‌లో సీసీ కెమెరాల కోసం ప్రతిపాదనలు పంపారు.

ఆధునిక హంగులతో సిటీ గ్రంథాలయాలు

- కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు
- అందుబాటులో అవసరమైన పుస్తకాలు
- తాగునీరు, వైఫై సౌకర్యం
- పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వ కొలువులు సాధించేందుకు నిరుద్యోగ యువత సమయాన్ని వృథా చేయకుండా పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ప్రభుత్వం ఎప్పుడు పోటీ పరీక్షలు నిర్వహించినా రాసేందుకు సిద్ధంగా ఉండేలా పోటీ పడి మరీ చదువుతున్నారు. నగరానికి చెందిన వందలాది మంది పేద, మధ్య తరగతి అభ్యర్థులు ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు వెళ్లలేక నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సిటీ లైబ్రరీలకు వెళ్లి చదువుకుంటున్నారు. గతంలో అరకొర సౌకర్యాలే ఉండగా.. ప్రస్తుతం కార్పొరేట్ స్థాయిలో ప్రైవేట్ స్టడీ హాల్స్‌ను తలదన్నేలా తీర్చిదిద్దారు.

అభ్యర్థులు కోరిన పుస్తకాలు..

పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులను ప్రోత్సహించేందుకు అధికారులు సౌకర్యాలతో పాటు అవసరమైన పుస్తకాలు, మెటీరియల్స్‌ను అందుబాటులో ఉంచుతున్నారు. అభ్యర్థుల కోరిక మేరకు గ్రూప్–1, 2, 3, 4, యూపీఎస్సీ, ఎస్సీ, ఆర్ఆర్‌బీ, ఎస్ఐ, కానిస్టేబుల్ ఇతర పోటీ పరీక్షలకు సంబంధించిన వేలాది రూపాయల విలువ చేసే పుస్తకాలను అధికారులు తమ సొంత నిధులతో ఏర్పాటు చేశారు. ఈమేరకు అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దిన పత్రికలకు ప్రత్యేకం..

గాంధీ పార్క్‌లోని గ్రంథాలయంలో, పాత మున్సిపాలిటీలోని సిటీ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులతో పాటు వార్త పత్రికలు చదివేందుకు వచ్చే సిటిజన్స్‌కు వేరువేరుగా హాల్స్‌లు ఏర్పాట్లు చేశారు. దీంతో ఇరువురికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో తమ చదువును కొనసాగిస్తున్నారు.

సండే స్పెషల్


గాంధీ పార్క్ గ్రంథాలయంలో దిన పత్రికలు చదువుతున్న పాఠకులు

సౌకర్యాలు కల్పిస్తున్నారు..



పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న మాకు సిటీ గ్రంథాలయంలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. కూర్చునేందుకు అధునాతన చైర్లు ఏర్పాటు చేశారు. చదువుకున్నంత సేపు ఎవరూ డిస్టర్బ్ చేయరు. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తున్నారు.

– లేఖన, అభ్యర్థిని, ఖమ్మం

పుస్తకాలన్నీ ఉన్నాయి..



నేను బ్యాంక్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అవుతున్నా. గ్రంథాలయానికి వచ్చిన మొదట్లో సరైన బుక్స్ లేక నా వెంట తెచ్చుకున్న వాటినే చదివాను. కేఎంసీ కమిషనర్ గ్రంథాలయాన్ని సందర్శించిన సమయంలో బుక్స్ కావాలని అడిగితే పోటీ పరీక్షలకు అవసరమైన బుక్స్, మెటీరియల్స్ తీసుకొచ్చారు.

– రింకు, అభ్యర్థిని, ఖమ్మం

అభ్యర్థుల అవసరాల మేరకు..



గ్రంథాలయాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అభ్యర్థుల అవసరాలను తెలుసుకుంటున్నాం. అవసరమైన బుక్స్‌తో పాటు తాగునీరు, ఇంటర్నెట్, వాష్‌రూమ్స్ సౌకర్యాలు కల్పించాం. గ్రంథాలయాలకు ఇన్‌చార్జ్‌ను నియమించి అభ్యర్థులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం.

– అభిషేక్ అగస్త్య, కమిషనర్, కేఎంసీ

స్టేషన్ రోడ్డు విస్తరణకు అధికారుల కసరత్తు


రోడ్డు మ్యాప్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం జంక్షన్ నుంచి రైల్వే స్టేషన్ వరకు ఉన్న రోడ్డును విస్తరించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. శనివారం కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి రైల్వే స్టేషన్ రోడ్డును సందర్శించారు. ట్రాఫిక్ రద్దీ పెరగడం, ఇరుకు రోడ్డు కావడంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ రోడ్డును వెంటనే విస్తరించాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరడంతో అధికారులు రోడ్డు విస్తరణ పనులకు నిమగ్నమయ్యారు. దీనిలో భాగంగా ఈ ప్రాంతంలో ఉన్న భవన సముదాయాలు, ఇతర నిర్మాణాలను గుర్తించాలని కమిషనర్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు సూచించారు. దీంతో వారు ఈ మార్గంలో ఉన్న భవనాలను సందర్శించి 45 ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన భవనాలు, 3 ప్రభుత్వ భవనాలు, 37 ప్రైవేట్ భవనాలు ఉన్నట్లు తేల్చారు. దీంతో శనివారం స్టేషన్ రోడ్డును పరిశీలించిన కమిషనర్ 50 అడుగుల రోడ్డుగా విస్తరించేందుకు మార్కింగ్ పనులు చేపట్టాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఈ రోడ్డును విస్తరించేందుకు అధికారులు పనులు ప్రారంభించనున్నట్లు తెలిసింది. కమిషనర్ వెంట ఏసీపీ వసుందర, టీపీఎస్ సంతోష్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట


చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో దయాకర్‌రెడ్డి

ఖమ్మంవన్‌టౌన్/ఖమ్మంరూరల్: ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతుందని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. శనివారం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మంరూరల్, ఏదులాపురం మున్సిపాలిటీలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో 101 మంది లబ్ధిదారులకు రూ.35 లక్షల విలువ చేసే చెక్కులను అందించారు.

అవగాహన ర్యాలీ

ఖమ్మంవైద్యవిభాగం: వరల్డ్ లివర్ డే సందర్భంగా నగరంలోని సాయిరాం ఆస్పత్రి ఆధ్వర్యాన శనివారం అవేర్‌నెస్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సర్దార్‌పటేల్ స్టేడియం నుంచి లకారం ట్యాంక్ బండ్ వరకు ర్యాలీ తీశారు. కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ ర్యాలీలో పాల్గొని బెలూన్లను ఎగురవేశారు. అనంతరం పలువురు వైద్యులు కాలేయ సంబంధిత వ్యాధులు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. లకారం ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ పార్క్‌లో యుగంధర్ మొక్కలు నాటారు. లివర్ డే హెల్త్ కిట్లను అందించారు. డీఎంహెచ్ఓ కళావతిబాయి, సాయిరాం ఆస్పత్రి వైద్యులు జంగాల సునీల్‌కుమార్, జంగాల స్వాతి, జంగాల శ్రీధర్, వెంకటేశ్‌తో పాటు ఐఎంఏ అధ్యకుడు కంభంపాటి నారాయణ, పెద్దాస్పత్రి సూపరింటెండెంట్ ఎల్.కిరణ్‌కుమార్, వైద్యులు బి.శ్రీనివాస్‌రావు, ప్రదీప్, టి.సురేష్, ప్రియాంక, కిరణ్‌కుమార్, కిషన్, నందన్, సుధీంద్రరెడ్డి, కె.రవికుమార్, కిషోర్, జి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు బీ.జీ. క్లైమెంట్, బుర్రి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల విద్యార్థుల ప్రతిభ


ప్రకాశ్‌రాజ్


గణేష్


సిద్దు


వాసు


రాంచరణ్


దాసు నిషిత

రఘునాథపాలెం: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో గిరిజన గురుకులం విద్యార్థులు ప్రతిభ చాటారు. రఘునాథపాలెంలోని గిరిజన గురుకుల ప్రతిభా కళాశాల నుంచి 36 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌కు హాజరుకాగా, అందులో 24 మంది అడ్వాన్స్‌కు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి తెలిపారు. ఈమేరకు ఎం.ప్రకాశ్‌రాజ్ 93.48 పర్సంటైల్‌తో 851వ ర్యాంకు, ఎం.గణేష్ 86.02తో 2,494, బి.సిద్దు 83.79తో 3,171, బి.వాసు 83.36తో 3,313, ఎం.రాంచరణ్ 82.16 పర్సంటైల్‌తో 3,737 ర్యాంక్ సాధించగా మిగతా విద్యార్థులకు 70శాతంకు పైగా పర్సంటైల్ వచ్చిందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు వారిని అభినందించారు.

- కూసుమంచి: మండలంలోని జుజుల్‌రావుపేటకు చెందిన దాసు నిషిత జేఈఈ మెయిన్స్‌లో 99.059 పర్సంటైల్‌తో జనరల్ కేటగిరీలో ఆల్ ఇండియా 14,565, ఓబీసీ కేటగిరీలో 3,452 ర్యాంకు సాధించింది. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న ఆమెను పలువురు అభినందించారు.

చర్చిని సందర్శించిన మంత్రి తుమ్మల

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండలో నిర్మిస్తున్న కానుక మాత చర్చిని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పనులపై సంఘస్తులతో చర్చించిన ఆయన తన సహకారం అందిస్తానని తెలిపారు. యేసు మార్గం అందరికీ అనుసరణీయమని పేర్కొన్నారు. మార్కెట్ చైర్మన్ యరగర్ల హన్మంతరావు, కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్‌రెడ్డి, మానుకొండ రాధాకిషోర్, వాంకుడోత్ దీప్లానాయక్, విజయనాయక్, సంఘస్తులు పాల్గొన్నారు.

కేఎంసీ సమాచారం..

● కొత్త సంఘాల ఏర్పాటును వేగవంతం చేయండి

ఖమ్మంమయూరిసెంటర్: జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో మెప్మా సిబ్బంది ఇంటింటి సర్వే చేసి మహిళ సంఘాల్లో లేని మహిళలను గుర్తించి, వారితో కొత్త సంఘాలను ఏర్పాటు చేయించాలని కేఎంసీ కమిషనర్, మెప్మా పీడీ అభిషేక్ అగస్త్య మెప్మా అధికారులను ఆదేశించారు. శనివారం కేఎంసీ కార్యాలయంలోని తన చాంబర్‌లో మెప్మా అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 18 నుంచి 60 ఏళ్ల లోపు ఉన్న మహిళలను స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేర్పి రుణాలు ఇప్పించాలని, మహిళ శక్తి పథకం ద్వారా యూనిట్లు ఏర్పాటు చేయించాలన్నారు. ఈ సమావేశంలో డీఎంసీ సుజాత, టీఎంసీ జి.సుజాత, సీఓలు పాల్గొన్నారు.

● దరఖాస్తులు నిశితంగా పరిశీలించాలి

రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను నిశితంగా పరిశీలించి, అర్హులను గుర్తించాలని కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా ఆదేశించారు. శనివారం కేఎంసీలో వార్డ్ ఆఫీసర్ల సమావేశం నిర్వహించారు. పథకానికి వచ్చిన దరఖాస్తుల్లో రేషన్‌కార్డు, ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? లేవా? అని పరిశీలించాలన్నారు. ఒక కుటుంబానికి ఒక దరకాస్తు మాత్రమే తీసుకోవాలని అన్నారు. టీఎంసీ జి.సుజాత, సీఓలు పాల్గొన్నారు.

● శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో సమావేశం

శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య సమావేశం నిర్వహించారు. నగరంలోని చెత్త సేకరణ వాహనాలకు జీపీఎస్ ట్రాకర్‌లు పని చేస్తున్నాయా..? లేదా..? పరిశీలించి తమ దృష్టికి తీసుకురావాలని సూపర్‌వైజర్ ఎస్ఐలను ఆదేశించారు. పని చేయని జీపీఎస్ పరికరాలను యాక్టివేట్ చేసేందుకు టెక్నీషియన్లను ఏర్పాటు చేశామని, జీపీఎస్ ట్రాకర్ పని చేయకుండా వాహనాలను తిప్పితే సంబంధిత జవాన్లు, డ్రైవర్ల వేతనాల్లో కోత విధించబడుతుందని హెచ్చరించారు.

● ఆస్పత్రికి ట్రేడ్ లైసెన్స్ జారీ

నగరంలోని వైరా రోడ్‌లో గల గోర్కి ఆస్పత్రికి కేఎంసీ అధికారులు ట్రేడ్ లైసెన్సు రెన్యువల్ చేశారు. ఆస్పత్రి యాజమాన్యం నుంచి రూ.31 వేలు ఫీజు వసూలు చేసి లైసెన్సు అందజేశారు.

ఏసు పునరుత్థాన మహోత్సవం


ప్రార్థన చేస్తున్న ఫాదర్ సురేష్‌కుమార్


ముస్తాబైన వైరా రోడ్డులోని ఆర్‌సీఎం చర్చి



ఖమ్మంగాంధీచౌక్: ఏసు క్రీస్తు సిలువ వేయబడి తిరిగి మూడవ రోజు లేచిన సందర్భంగా ఆచరించే పునరుత్థాన మహోత్సవం(ఈస్టర్)ను క్రైస్తవులు శనివారం రాత్రి భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ మహోత్సవానికి చర్చిలను అంగరంగ వైభవంగా విద్యుత్ కాంతులతో సుందరంగా ముస్తాబు చేశారు. కొన్ని చర్చిల్లో రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు, మరికొన్ని చర్చిల్లో ఉదయం 4 గంటల నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు


సభలో మాట్లాడుతున్న బాగం హేమంతరావు

ఖమ్మం మామిళ్లగూడెం: మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని వివాదాస్పద చట్టాలు తీసుకొస్తూ దేశ లౌకిక వ్యవస్థకు భంగం కలిగిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటాలు నిర్వహించాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మంలోని 44వ డివిజన్ లెలిన్‌నగర్‌లో నిర్వహించిన మహాసభల్లో ఆయన మాట్లాడారు. 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ చట్టం వంటి వివాదాస్పద చట్టాలు తీసుకొచ్చి ముస్లింలను భయాందోళనలకు గురిచేస్తున్నారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. షేక్ చానా అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, నగర కార్యదర్శి, జానీమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు సాంబశివారెడ్డి, బోడ వీరన్న, తాటి నిర్మల, నాయకులు దుంగ్రోత్ శేఖర్, మసీద్దీన్, భద్రం తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసేలా మోదీ విధానాలు

ఖమ్మం మామిళ్లగూడెం: నూతన ఆర్థిక విధానాల ఫలితంగానే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. శనివారం సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత అమరజీవి యర్రా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ బ్యాంకు సంస్కరణలను మోదీ అమలు చేస్తుండడంతో ప్రజలపై ఆర్థిక భారం పెరిగిందని, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై.విక్రమ్, నాయకులు జబ్బార్, దొంగల తిరుపతిరావు, మీరాసాహెబ్, బోడపట్ల సుదర్శన్, నాగులుమీరా, ఇమామ్, భద్రం, జె.వెంకన్న బాబు, కె.శ్రీనివాసరావు, బేగం, కుమార్ పాల్గొన్నారు.

ప్రతీ దరఖాస్తుకు రశీదు ఇవ్వండి


గ్రామసభలో పరిశీలిస్తున్న ఎస్‌డీసీ రాజేశ్వరి

నేలకొండపల్లి: భూ భారతి చట్టంపై అవగాహన నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభల్లో రైతుల నుంచి అందే ప్రతీ దరఖాస్తుకు రశీదు ఇవ్వాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.రాజేశ్వరి సూచించారు. మండలంలోని మంగాపురంతండా, నేలకొండపల్లిలో శనివారం జరిగిన సభలను ఆమె పరిశీలించగా, నేలకొండపల్లిలో 54, మంగాపురంతండాలో 223 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా ఎస్‌డీసీ మాట్లాడుతూ రైతులకు సమాచారం ఇవ్వడం, దరఖాస్తుల స్వీకరణ, రశీదులపై ఉద్యోగులకు సూచనలు చేశారు. కాగా, చట్టం అమలుకు మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంపై అధికారులను గ్రామస్తులు సన్మానించారు. తహసీల్దార్లు వి.వెంకటేశ్వర్లు, తపజుల్ హుస్సేన్, డీటీ ఇమ్రాన్, ఎంఆర్ఐలు ఆలస్యం మధుసూదన్‌రావు, అల్లం రవి తదితరులు పాల్గొన్నారు.

ప్లీనరీని విజయవంతం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: ఈ నెల 21న సికింద్రాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యాన నిర్వహించే ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కే.వీ.కృష్ణారావు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్యలు కోరారు. శనివారం ఖమ్మం మయూరిసెంటర్ అమరవీరుల స్తూపంవద్ద జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈ ప్లీనరీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ ఉద్యమకారులు రవిచంద్ర చౌహాన్, పెళ్లూరి విజయ్‌కుమార్, రెడ్డెబోయిన వరలక్ష్మి, ఫోరం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు రాచమల్ల ఉమతో పాటు కామని అనంతలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, జయ, పద్మ, మేరీ తదితరులు పాల్గొన్నారు.

పోర్ట్‌పోలియో జడ్జిని కలిసిన బార్ కార్యవర్గం


పుష్పగుచ్ఛం అందిస్తున్న బార్ ప్రతినిధులు

ఖమ్మం లీగల్: ఖమ్మం జిల్లా పోర్ట్‌పోలియో జడ్జి, హైకోర్టు న్యాయమూర్తి శ్రీ విజయసేన్‌రెడ్డిని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యాన హైకోర్టులోని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా.. సానుకూలంగా స్పందించారని తెలిపారు. కొత్త వెంకటేశ్వరరావు, మేకల నవీన్, కర్లపూడి శ్రీనివాసరావు, లతీఫ్ తదితరులున్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం..


తిరుమలాయపాలెం: పిండిప్రోలులో అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న ఏసీడీపీఓ ఉదయశ్రీ, తదితరులు

పోషకాహారంతోనే ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. పోషణ పక్షోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయా మండల కేంద్రాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాశన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార స్టాళ్లను ప్రదర్శించారు. పోషకాహార లోపాన్ని ఎలా అధిగమించాలో వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్

ప్రతీ రైతుకు ఈ–ఫార్మర్ ఐడీ కేటాయింపు


అవగాహన కల్పిస్తున్న ఏడీఏ విజయచంద్ర

రఘునాథపాలెం: కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రతీ రైతుకు ఈ–ఫార్మర్ ఐడీ కేటాయించబడుతుందని వ్యవసాయశాఖ ఏడీఏ రైతు రిజిస్ట్రేషన్ మాస్టర్, ట్రెనర్ ఎస్.విజయచంద్ర పేర్కొన్నారు. శనివారం మండలంలోని వీవీపాలెం రైతువేదికలో ఫార్మర్ రిజిస్టర్ కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ శాఖ సిబ్బందికి అవగాహన కల్పించారు. రైతులు అందరూ మొబైల్ యాప్ ద్వారా లేదా వెబ్ పోర్టల్ ద్వారా వ్యవసాయ విస్తీర్ణాధికారులు వారి క్లస్టర్లు పరిధిలోని అన్ని గ్రామాల్లో క్యాంప్‌లు చేపట్టి రెవెన్యూశాఖ ద్వారా సేకరించిన భూయాజమాన్య వివరాలను రైతు ఆధార్‌ను అనుసంధానం చేసి ఐడీ పొందాలని, ఇది తప్పనిసరి అని కేంద్రం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ అధికారులు, పవన్‌కుమార్, ఎంఏ, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.